Date 15 December 2013
Publication Eenadu
Page No.05
Centre Bangalore
Client Name Sublime Galleria

## Sublime Galleria unveils 'Symphony' by legendary artist, Sri Thota Tharrani

# నగరంలో తోటతరణి చిత్రాలు



తోట తరణి, చిరంజీవి సింగ్

**బెంగళూరు, న్యూస్‌టుడే:** ప్రముఖ కళాకారుడు, ఆర్ట్ డైరక్టర్ పద్మశ్రీ తోట తరణి వేసిన చిత్రాల్ని 'సింఫనీ' పేరిట యు.బి.సిటీలోని సబ్‌లైమ్ గ్యాలరీలో ప్రదర్శనకు ఉంచారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ఈ ప్రదర్శన జనవరి 13 వరకు కొనసాగుతుందని తరణి తెలిపారు. సంగీత ప్రపంచంలో సింఫనీకి ప్రధాన పాత్ర ఉందని, అదే స్ఫూర్తితో వేసిన చిత్రాలను సింఫనీ పేరిట ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. గ్యాలరీ నిర్వాహకురాలు ఉజ్మా, అభివృద్ధి కమిషన్ మాజీ అధికారి చిరంజీవి సింగ్‌లు ప్రదర్శనను వీక్షించిన వారిలో ఉన్నారు.



వరుసలో ఉంచిన చిత్రాలు

రియలిస్టిక్, అబ్సర్డ్, సర్రియలిస్టిక్ శైలుల చిత్రాల్ని ప్రదర్శనలో ఉంచారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుంది.